# "భారతదేశంలో ప్రస్తుత వ్యవస్థను మార్చడానికి పోరాడుతున్న శక్తులు ఎదుర్కొంటున్న సవాళ్ళు"

అంశంపై

# రాష్ట్ర సెమినార్

## 2019 మే 18, 19 తేదీలు - ఎన్.జి.వో హోం - గుంటూరులో

ప్రపంచ పెట్టుబడిదారీ సంక్షోభం నానాటికీ తీవ్రతరమౌతున్నది. అధిగమించలేనిదిగా ఇది తయారైంది. ఇది శ్రామిక ప్రజల మధ్య అసంతృప్తి, నిరసన పెరగడానికి దారితీస్తున్నది. భారత సమాజాన్ని ముంచెత్తిన సర్వవ్యాపిత సంక్షోభం, వివిధ సెక్షన్ల ప్రజల మధ్య పెరుగుతున్న అసంతృప్తి, పోరాటాలు ప్రజలు విప్లవాత్మక మార్పు వైపుగా సాగడానికి ఎన్నో అవకాశాలను అందిస్తున్నాయి. అంతర్జాతీయ కేంద్రం లేకపోవడం, మార్క్సిజం – లెనినిజంపైన సిద్ధాంత, రాజకీయ దాడులు సాగుతూండటం అన్నవి కమ్యునిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న కొన్ని అవరోధాలు.

ఈ పరిస్థితిలో మా కేంద్ర కమిటీ భారత కమ్యునిస్టు ఉద్యమం పట్ల ఉన్న బాధ్యతతో చొరవ తీసుకొంది. భారత కమ్యునిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలూ, సవాళ్ళపై ఒక సమాలోచన జరగాలన్న ఉద్దేశ్యంతో 2018 సెప్టెంబర్ 8, 9 తేదీలలో హైదరాబాదులో ఒక జాతీయ సెమినార్‌ను నిర్వహించింది. "భారతదేశంలో ప్రస్తుత వ్యవస్థను మార్చడానికి పోరాడుతున్న శక్తులు – ఎదుర్కొంటున్న సవాళ్లు" అన్న అంశంపై జరిగిన ఈ సెమినార్‌లో దేశవ్యాపితంగా వివిధ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు హాజరై తమతమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో అదే అంశంపై ఒక సెమినార్‌ను 2019 మే 18, 19 తేదిలలో గుంటూరు పట్టణంలోని ఎన్జీవో హోంలో నిర్వహిం చేందుకు పూనుకొన్నాము. రెండు రోజుల పాటు జరిగే ఈ సెమినార్‌లో వివిధ పార్టీల రాష్ట్రస్థాయి నాయకులూ, ప్రతినిధులు, మేధావులు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తారు.

### రెండు రోజుల కార్యక్రమం

**మే 18, శనివారం**

| | |
|---|---|
| ఉదయం సెషన్ | : 9 గం. నుండి మధ్యాహ్నం 1 గం. వరకు |
| సాయంత్రం సెషన్ | : 3 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు |

**మే 19, ఆదివారం**

| | |
|---|---|
| ఉదయం సెషన్ | : 9 గం. నుండి మధ్యాహ్నం 1 గం. వరకు |
| సాయంత్రం సెషన్ | : 3 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు |

# సిపిఐ (ఎం-ఎల్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ